నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామక్రిష్ణ | సంపుటి: 5 | సంచిక: 279 | సోమవారం,02 మార్చి, 2026 | పేజీలు - 4 | వెల : 3/-

C2 తెలంగాణ
వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక...
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'వాస్తవ తెలంగాణ' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.
call:8499902850
www.vasthavatelangana.com
vasthavatelangana@gmail.com
అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత




## ఇజ్రాయెల్-యూఎస్ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ హతం

### ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

- నలుగురు కుటుంబ సభ్యులు కూడా..
- పక్కా సమాచారంతో 15 నిమిషాల్లో మిస్సైళ్లతో అటాక్
- ధ్రువీకరించిన ఇరాన్ అధికారిక మీడియా
- 40 రోజులు సంతాప దినాలు పాటించాలని నిర్ణయం
- కచ్చితంగా బదులు తీర్చుకుంటామని వార్నింగ్

**ఇరాన్, వాస్తవ తెలంగాణ న్యూస్** దశాబ్దాల పాటు పశ్చిమాసియా రాజకీయాలను శాసించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ శకం ముగిసింది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా నిర్వహించిన అత్యంత రహస్య దాడుల్లో ఖమేనీతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, కీలక సైనిక నేతలు మరణించినట్లు అధికారిక వర్గాలు ధృవీకరించాయి. ఆపరేషన్ 'ఎపిక్ ఫ్యూరీ'.. పక్కా స్కెచ్‌తో అటాక్ ఫిబ్రవరి 28, 2026 తెల్లవారుజామున టెహ్రాన్‌లోని ఖమేనీ నివాస సముదాయం 'లీడర్‌షిప్ హౌస్' లక్ష్యంగా 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' జరిగింది. అమెరికా నిఘా సంస్థ సీఐఏ, ఇజ్రాయెల్ సంస్థ మొస్సాద్‌లు అందించిన పక్కా సమాచారంతో ఈ దాడులు జరిగాయి. ఖమేనీ తన కుటుంబ సభ్యులు, ఐఆర్‌జీసీ (ఐఆర్జీసీ) కీలక నేతలతో సమావేశమైన సమయంలో సుమారు 30 బంకర్ బస్టర్ భారీ బాంబులతో దాడి చేశారు. ఖమేనీ తప్పించుకోవడానికి ఉన్న అన్ని దారులను ముందుగానే మూసివేసి.. భూగర్భ బంకర్లను సైతం ఛేదించే అత్యాధునిక బాంబులను ప్రయోగించారు. ఈ దాడుల్లో ఖమేనీ కుమార్తె, అల్లుడు, కోడలు, మనవడు కూడా మరణించినట్లు ఇరాన్ మీడియా ధృవీకరించింది.


# అప్రమత్తంగా ఉండాలి

## గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారికి సీఎం రేవంత్ రెడ్డి కీలక సూచన



**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్** ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, అవసరమైతే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గల్ఫ్ ప్రాంతంలోని తెలుగు అసోసియేషన్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 'ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారు.. భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలి. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుంది. ఇరాన్ ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుంది. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలి' అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# నేడు రాహుల్ గాంధీ పర్యటన..



**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్** తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సోమవారం రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.

**కీలక చర్చలు..**

రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది.

**మాజీ మావోయిస్ట్ నేతలతో భేటీ..**

రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.

**వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..**

రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

# రాజకీయాల్లో భాష మారాలి..


## వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు



**ఖమ్మం వాస్తవ తెలంగాణ న్యూస్** దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు పితృసామానులైన వాజ్‌పేయికి నివాళు లర్పించడం తన బాధ్యత అని తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో వెంకయ్య నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వాజ్‌పేయి నాయకత్వంలో అఖిల భారత జనతా పార్టీకి అధ్యక్షుడిగా పని చేసే మహాభాగ్యం తనకు దక్కిందని చెప్పుకొచ్చారు. ప్రజా హృదయ సామ్రాట్‌గా అటల్‌జీని పిలుచుకుంటారని వివరించారు.

**వాజ్‌పేయి జీవితాన్ని అధ్యయనం చేయాలి..**

వాజ్‌పేయి ఎందరో నాయకులను తయారు చేశారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. నేటి యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. యువత వాజ్‌పేయి లాంటి నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, అభ్యంతరకరంగా మాట్లాడటం నేడు గొప్పతనంగా భావిస్తున్నారని.. అలా మాట్లాడటం గొప్పతనం కాదనే విషయాన్ని యువత తెలుసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. తాను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదని ఒక మిత్రుడికి చెప్పానని తెలిపారు. పత్రికల్లో, టీవీల్లో తాను పెద్దగా కనిపించడం లేదని ఆ మిత్రుడు అమెరికాలో అడిగారని ప్రస్తావించారు. పత్రికల్లో, టీవీల్లో అనుచితంగా మాట్లాడే వాళ్లని చూపిస్తున్నారని.. వ్యక్తిగత విమర్శలు చేసే వాళ్లని చూపిస్తున్నారని.. ఆ విధంగా మాట్లాడటం తనకు రాదని.. అలాంటి విమర్శలు తనకు చేతకాదని ఆ మిత్రుడికి చెప్పానని గుర్తుచేశారు. వాజ్‌పేయి వంటి మహానేత జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు.



# నాగ్‌పూర్‌లో భారీ పేలుడు
# 17 మంది మృతి

**వాస్తవ తెలంగాణ న్యూస్ :**

**ముంబై:** మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నాగ్‌పూర్ కటోల్‌లోని పేలుడు పదార్థాల తయారీ పరిశ్రమ ఎస్‌బీఎల్ (ఎస్బీఎల్) ఎనర్జీ లిమిటెడ్‌లో బ్లాస్టింగ్‌సంభవించడంతో 17 మంది మృతిచెందారు. 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని సమీపంలోని ఆరెంజ్ ఆస్పత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటకు తీయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన పరిశ్రమలో డిటోనేటర్లు, కాస్ట్ బూస్టర్లు, భూకంప పేలుడు పదార్థాలు తయారు చేస్తారని స్థానికులు వెల్లడించారు. ఉదయం ఇందులోని ఒక యూనిట్‌లో అకస్మాత్తుగా పేలుడు సంభవించిందని.. ఆ సమయంలో, 30 మందికి పైగా ఉద్యోగులు వివిధ యూనిట్లలో పనిచేస్తున్నారని తెలిపారు.

### ఫడ్నవీస్ దిగ్భ్రాంతి

నాగ్‌పూర్ పేలుడు ప్రమాదంపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని.. అధికారులతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని పేర్కొన్నారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని..గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడతామని తెలిపారు.

# గుమ్మడిదల ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ కి మున్సిపల్ పాలక వర్గం మద్దతు

## గుమ్మడిదల ట్రాక్టర్స్ జెసిబి టిప్పర్ అండ్ క్రేన్స్ అసోసియేషన్

**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ సమావేశానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్మన్ కుమార్ గౌడ్,వైస్ చైర్మన్ సంధ్య గోవర్ధన్ రెడ్డి గుమ్మడిదల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మద్దతు తెలిపి ఈ సందర్భంగా గుమ్మడిదలలో ఏర్పాటు కాపాడుతున్న కంపెనీలో మీ యూనియన్ కు అన్ని రకాల వెహికల్స్ కు పని కల్పిస్తామని హామీ ఇచ్చారు యూనియన్ సభ్యులు కలిసికట్టుగా ఉండాలని అన్ని వెహికల్స్ కు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసుకోవాలని మా సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సంగం కుమార్, ఉపాధ్యక్షులు కాశబోయిన ఆంజనేయులు, కార్యదర్శి ముద్దంగుల భాస్కర్, మద్యేటి మల్లేష్ క్యాషియర్ ఓనర్ సైన్ డ్రైవర్ తదితరులు పాల్గొన్నారు



# కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

## కుతుబ్షాహీ మసీద్ నూతన కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో, కుతుబ్ షాహి మసీద్ (అహ్లి సున్నత్వాల్ జమ్మత్) నూతన కమిటీ వారు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ వారికి శు భాకాంక్షలను తెలియజేశారు ప్రతాప్ అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. కుతుబ్షాహీ మసీద్ నూతన కమిటీ సభ్యులు సభ్యులందరినీ కలుపుకొని పోవాలన్నారు. అందరి అభిప్రాయాలను తీసుకొని మసీదును అభివృద్ధి పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుతుబ్షాహీ మసీద్ (అహ్లి సున్నత్వాల్ జమ్మత్) నూతన కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ రషీద్, ఉపాధ్యక్షులు మమ్మద్ ముజీబ్, సయ్యద్ షమీముల్లా, ప్రధాన కార్యదర్శి ఫారూఖ్ షేక్, కోశాధికారి మమ్మద్ రియాజ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ లియాకత్ అలీ, మసీద్ కమిటీ సభ్యులు షేక్ రఫీ ఉల్లా, మమ్మద్ అహ్మద్, మహ్మద్ ఆసిఫ్, మమ్మద్ మెహమూద్, మమ్మద్ షాబాజ్, మహమ్మద్ ఫర్మాన్, తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా ఆది జగద్గురు రేణుకాచార్య భగవత్పాదుల జయంతి వేడుకలు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో స్థానిక వీరశైవ సమాజం బసవేశ్వర మందిరం ప్రాంగణంలో ఆది జగద్గురువులు రేణుకాచార్యుల జయంతోత్సవాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షులు గందిగా రాజు అన్నారు. వీరశైవ ధర్మం రేణుకాచార్యుల పరంపరలో నేటికీ ఆచరణలో ఉన్నది.రేణుక చార్యుల జయంతిని ప్రతి ఒక్క వీరశైవుడు ప్రతి సంవత్సరము ఫాల్గుణ శుక్ల త్రయోదశి నాడు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు అన్నిశెట్టి జయప్రకాశ్ ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్ కోశాధికారి అమరాధి రాచన్న, ఎస్.కె పాటిల్ సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్,ప్రవీణ్,లోకేష్,మల్లేశంవీరు,వైద్యనాథ్ నర్సింలనాగు సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ సర్కిల్ ( ఎన్టీఆర్ నగర్) స్వాగత కమాన్ లను ప్రారంభించిన

## మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్....



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని నిజాంపేట్ సర్కిల్ (ఎన్టీఆర్ నగర్) లో గల స్వాగత్ కమాన్ లను స్థానిక ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని అదే విధంగా స్థానిక ఎన్టీఆర్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు దీంతో వారు ప్రభుత్వంతో మాట్లాడి తక్షణమే వారి యొక్క సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు...అనంతరం ఎన్టీఆర్ సంక్షేమ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగు శ్రీనివాసరెడ్డి, ఇంద్రజిత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రెడ్డిపల్లి సుధాకర్, నాగార్జున, మోహన్ చౌదరి ప్రవీణ్ చారి మరియు ఎన్టీఆర్ సంక్షేమ సంఘం సభ్యులు మరియు స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చేగుంటలో భార్య హత్య నిందితుడి అరెస్ట్

## డబ్బుల కోసం భార్యను పరతో కొట్టి హత్య

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** (ఆంజనేయులు )డబ్బుల కోసం భార్యను పరతో కొట్టి హత్య చేసిన కేసును రామాయంపేట్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... 2015 సంవత్సరంలో మృతురాలు వరలక్ష్మి, నిందితుడు ముత్తా త్రిమూర్తులకు రెండో వివాహం జరిగింది. వివాహానంతరం నిందితుడు ఇల్లరికం వచ్చి చేగుంటలో నివాసం ఉంటూ వచ్చాడు. వీరికి దుర్గాప్రసాద్ (10) అనే కుమారుడు ఉన్నాడు. రెండు సంవత్సరాల క్రితం కుటుంబ పోషణ కోసం వరలక్ష్మి కాళ్ళకల్ ఐటిసి కంపెనీలో ఉద్యోగానికి వెళ్లడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో నిందితుడు ఎలాంటి పని చేయకుండా ఇంట్లోనే ఉంటూ భార్యను డబ్బుల కోసం వేధించేవాడు. తరచూ జరిగే గొడవలతో భార్యపై ద్వేషం పెంచుకున్న నిందితుడు ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు.తేదీ 21.02.2026 అర్ధరాత్రి భార్య, కుమారుడు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉన్న పరతో వరలక్ష్మి తలపై దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం మృతురాలి వద్ద ఉన్న 39.55 గ్రాముల బంగారు పుస్తెలతాడు, రూ.5,000 నగదు, సెల్ ఫోన్ తీసుకుని అన్నవరం పారిపోయాడు.నమ్మదగిన సమాచారం మేరకు రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందం నిఘా ఏర్పాటు చేసి, 01.03.2026 ఉదయం చేగుంట బస్టాండ్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేసింది. అతని వద్ద నుంచి బంగారు పుస్తెలతాడు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును ఛేదించిన




రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, తూప్రాన్ సీఐ రంగకృష్ణ, చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి, ఎస్ఐ భిక్యా నాయక్, కానిస్టేబుళ్లు భాస్కర్, రాజశేఖర్, సాజిద్ అలీ, హోంగార్డ్ రవీందర్‌లను మెదక్ జిల్లా ఎస్పీ అభినందించారు.

# నిజాంపేట్ సర్కిల్‌లో రోడ్ల మరమ్మతులు తక్షణమే చేయాలి : ఆకుల సతీష్ టీం డిమాండ్

**నిజాంపేట్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారుల దుస్థితిపై ఆకుల సతీష్ టీం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నిజాంపేట్ నుండి బాచుపల్లి, బాచుపల్లి నుండి ప్రగతినగర్, ప్రగతినగర్ నుండి జేఎన్టీయూ వరకు ఉన్న మెయిన్ రోడ్లలో దాదాపు 50 నుండి 100 ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పడి ఉ ద్యోగస్తులు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో నిజాంపేట్ భవ్యసానంద్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. వందల కోట్లు ఖర్చు చేసినప్పటికీ కనీసం ప్రధాన రహదారులను సైతం మరమ్మతు చేయకపోవడం డిప్యూటీ కమిషనర్ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శించారు.తక్షణమే నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రోడ్ల గుంతలను పూడ్చి, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా కాలనీలలో రోడ్ల పరిస్థితి అయితే ఎక్కడ చూసిన గుంతల మయమే అని, ప్రజలు కుంతల వల్ల వాహనాల మీద నుంచి పడిపోతున్న అధికారులు చీమకుట్టినట్టు కూడా లేదని,అలాగే మౌలిక వసతుల కల్పనలో విఫలమైన నిజాంపేట్ డిప్యూటీ కమిషనర్‌ను తక్షణమే బదిలీ చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే అధికారిని నియమించాలని కోరారు.సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిజాంపేట్ సర్కిల్‌ను కలిపినప్పటికీ పారిశుద్ధ్యం, డ్రైనేజ్ సమస్యలు, గుర్రం డెక్క, మురికి నీరు, దోమల విస్తృతి, గుంతల రోడ్లు వంటి అనేక ప్రజా సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షణ ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, వినయ్, సువాసిని శక్తి, శశి, హనుమయ్య, మురళి, ప్రసాద్, పాండు, సతీష్, ఎల్ల స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## ఘనపూర్ మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ముత్తంగి డివిజన్ పరిధిలోని ఘనపూర్ లో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం, జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాశి రెడ్డి, రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమి సభ్యత్వల ద్వారా ప్రజలని జనసేన పార్టీ లోకి ఆహ్వానిద్దాం,తెలంగాణలో పార్టీని బలోపేతం చేదాం : ప్రేమ కుమార్






**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**ఆదివారం కె.పి.హెచ్.బి 5 వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ మరియు సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ , అడక్ కమిటీ సభ్యులు నందగిరి సతీష్,యాడమ రాజేశ్, బొర్రా వెంకట అప్పారావు సైబరాబాద్ కార్పొరేషన్ లోని జనసేన పార్టీ సదక్ కులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సాదక్ కులు పవన్ కళ్యాణ్ ఆశయలను, జనసేన పార్టీ సిదంతలను ప్రజలోకి తీసుకువెళ్ళి క్రియాశీలక ఉద్యమి సభ్యత్వాలు ప్రతి ఒక్కరితో చేయించాలని, ముఖ్యంగా పేద కుటుంబాలతో ఈ యొక్క సభ్యత్వము కచ్చితంగా చేయించాలని, పార్టీ నుంచి వచ్చే ఇన్సూరెన్స్ భవిష్యత్తులో వారికి ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియచేసి వారిని పార్టీ లోకి ఆహ్వానిచ్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కార్పొరేషన్ లోని నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ సాదక్ లు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

## ఉపాధి హామీ పని పాత పద్ధతిలోనే అమలు చేయాలి

**సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ల సంస్థలకు రాయితీలను కల్పిస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను నీరుగార్చుతూ నిరుద్యోగాన్ని పెంచుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు విమర్శించారు. నేడు సిపిఎం ఆధ్వర్యంలో సదాశివ పేట్ మండలం ఆత్మకూర్ గ్రామం లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మోడీ రైతాంగాన్ని దివాళా తీస్తూ పరిపాలన సాగిస్తున్నాడన్నారు. అమెరికా భారతదేశం మీద అనేక విధాలుగా సుంకాల పేరుతో పన్నులు పెంచుతున్నా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదని ఆంక్షలు విధిస్తున్నా మోడీ ప్రభుత్వం ఎలాంటి ఖండన ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే విధానాలను తీసుకొచ్చి వ్యవసాయ కూలీల పొట్టగొట్టాలని కేంద్రం చూస్తుందన్నారు. విద్యుత్ సవరణ బిల్లును తీసుకొచ్చి పేదవాడికి విద్యుత్ భారాన్ని మరింత పెంచే విధంగా మోడీ ప్రభుత్వ చేస్తున్నదని అన్నారు. గతంలో నల్ల చట్టాలను తీసుకురావడంతో రైతుల పోరాటంతో వెనక్త గ్గారని, ఇప్పుడు రైతాంగానికి మద్దతు ధరను ఇస్తామని చెప్పి రైతుకు వ్యతిరేకంగా నూతనంగా విత్తన చట్టాన్ని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అదే విధంగా కార్మికుల పొట్టకొట్టే లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులపై మరింత పని ఒత్తిడిని పెంచాలని చూస్తుందన్నారు. 'సర్' పేరుతో బీహార్ లో ఓట్ల తొలగింపు చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇదే పనిని ఇతర రాష్ట్రాల్లోనూ చేయాలని బీజేపీ ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. సీబీఐ, ఈడీని తన గుప్పెట్లో ఉంచుకొని రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోనూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో కుల దురహంకారానికి బలైపోయిన రెండు నెలల పసికందు కుటుంబానికి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సహకారం చేయలేదని, దోషులను శిక్షించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా తొలగించిన ఇండ్లను వెంటనే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా లో పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు మహేష్, పుష్పమ్మ, బాలయ్య సువర్ణ ప్రభాకర్ జగదాంబ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి నీ కుటుంబ సమేతంగా దర్శించుకున్న

## రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** (ఆంజనేయులు )రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ కమీషనర్ రాహుల్ రాజ్ ఏడుపాయల వన దుర్గ భవాని మాత అమ్మవారి నీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు ఆలయ కార్యనిర్వహణ అధికారి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం ఎంతో చారిత్రాత్మక ఆలయంగా ప్రసిద్ధికెక్కిందని, భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి విచ్చేస్తారని భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతుందని మహిమాన్విత వన దుర్గ భవాని అమ్మవారి ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కమిషనర్ ఆకాంక్షించారు.



# టాస్క్ ఫోర్స్ దాడుల్లో 9 మంది అరెస్ట్

## మెదక్ జిల్లాలో జూదంపై ఉక్కు పాదం

## రూ. 28,296 నగదు, 6 మొబైల్ ఫోన్లు, ఒక కారు, 5 బైక్లు స్వాధీనం

## మెదక్ జిల్లా ఎస్పీ. శ్రీనివాస రావు

**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి**( ఆంజనేయులు )మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బుజరాంగ్‌పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి 9 మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ . శ్రీనివాస రావు .ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 9 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 28,296 నగదు మరియు 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిని వద్ద ఎల్లం, వంజరి మల్లేశం, ఉసికె దుర్గేష్, బక్క వీరేశం, మహంకాళి ప్రకాష్, గుడాల హరి, పనిముక్కలా రామ్ శశిధర్ గౌడ్, గంగారాం మల్లేశం, జాతీగరి కృష్ణగా పోలీసులు గుర్తించారు. వారిని కౌడిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పేకాట, బెట్టింగ్ వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పుదారుల్లోకి వెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.



# మార్చి 1 న మాదిగ అమరవీరుల దినోత్సవం



**పుల్కల్,వాస్తవ తెలంగాణ న్యూస్ :**మార్చి 1 న యస్.సి వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరుల దినోత్సవమ్ సింగూరు ఎక్స్ రోడ్ తద్దన్పల్లి నందు మండల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్ మాదిగ ముఖ్య అతిథిగ లి మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ జిల్లాబిఅధ్యక్షులు 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ప్రాణ త్యాగాలు చేసి అమరులైన మాదిగ అమరవీరులను స్మరిస్తూ నివాళులర్పించాల్సిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డకు ఉందని తెలియజేశారు. అనంతరం మాదిగ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

యం.సి. వర్గీకరణ పోరాటంలో మాదిగ అమరవీరుల త్యాగాలను వృధా కాకుండా అమరుల స్ఫూర్తితో ఎన్నో ఉద్యమాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధించుకున్నాం, మాదిగ ఉప కులాలు బాగా చదువుకొని సాధించుకున్న వర్గీకరణ ఫలాలు పొందాలని తెలియజెశారు. ఈ కార్యక్రమంలో నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ యం. ఆర్.పి. యాస్.జిల్లా అధికార ప్రతినిధి, దేవులపల్లి మహేష్ మాదిగ యం. స్.ఫ్.జిల్లా అధ్యక్షులు కాశపాగ ఇమ్మయ్య మాదిగ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పల్లె కిష్టయ్య మాదిగ సాయిబాబా మాదిగ చౌటకూర్ అశోక్ మాదిగ కోర్పోల్ బాలరాజ్ మాదిగ ఉప్పరగూడెం రవి తదితరులు పాల్గొన్నారు.

# గురుజో వాడ గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ వేడుకలు పాల్గొన్న వీరశైవ లింగాయత్

**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కోహిర్ మండలంలోని గురజోవాడ గ్రామంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీ చత్రపతి శివాజీ మహా విగ్రహావిష్కరణలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్, మాజీ ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాశ్, జిల్లా కోశాధికారి పోలీస్ సంతోష్ కుమార్ పాటిల్, జిల్లా యువజన అధ్యక్షులు బుగ్గన గారి మల్లికార్జున్ సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు గాంధీ గరాజు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.



# పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పోచారం పరిధిలోని మహిధర లగ్జూరియా కాలనీలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నూతన దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి అతి త్వరలో నిధులు కేటాయిస్తామని తెలిపారు. హాజరైన సీనియర్ నాయకులు తలారి బిక్షపతి, కోడూరి బిక్షపతి, కాలనీ అధ్యక్షులు స్వాతి, వైస్ ప్రెసిడెంట్ సురేంద్ర, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కంచర్ల గూడెంలో అంగరంగ వైభవంగా మల్లన్న జాతర

## ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జి.ఎం.ఆర్.

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం భానూరు పరిధిలోని కంచర్ల గూడెంలో ఆదివారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి.. చిత్తారమ్మ కళ్యాణ మహోత్సవం జాతర కార్యక్రమానికి ఎమ్మెల్యే జి ఎం ఆర్ ముఖ్యమంత్రిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సి ఐ విజయ్ కృష్ణ, గ్రామ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# పసికందు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తా

## మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.** మేడ్చల్ రైల్వే స్టేషన్ ఎల్లమ్మ గుడి వద్ద బంటిస్ట్ చర్చ్ పక్కన పిట్టల లక్ష్మి కూతురు (3 సంవత్సరాల పసికందు నందిని) చికిత్సకు డబ్బు లేకపోవడంతో అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన మాజీ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ మూడు సంవత్సరాల పసికందు మృత దేహాన్ని చూసి చెల్లించిపోయి తనవంతు ఏదైనా ఆర్థిక సాయం చేసి వాళ్ల కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్న మణికంఠ హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆపద సమయంలో నేనున్నానని అంటూ ముందుకు రావడం హర్షనీయమని పేర్కొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** :సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ అంకుశ ఇంద్రారెడ్డి తండ్రి సిరిపురం లక్ష్మారెడ్డి మృతి చెందడం పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఇంద్రారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వహీద్, సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ పాండు రంగారెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి సుధీర్ రెడ్డి రాములు సంగమేశ్వర్ గౌడ్, లక్ష్మీకాంత్, అజీమ్ తదితరులు ఉన్నారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

## 150 మంది చిన్నారుల చే తారా డిగ్రీ కళాశాల ప్రాంగణం లో సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శన

**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని నక్షత్ర స్ఫూర్తి డాన్స్ అకాడమీ






నిర్వాహకు రాలు నిర్వాహకురాలు గీతా యజ్ఞశ్రీ శిష్య బృందం నిర్వహించిన 150 మంది కళాకారుల చే కూచిపూడి వైభవం సరస్వతి స్తుతి సామూహిక కార్యక్రమానికి వండల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిన్నారులు సామూహికంగా నృత్యం చేసి ఒక రికార్డును నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి చిన్నారులకు శిక్షణ ఇచ్చిన గీతా యజ్ఞశ్రీ ని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, కోఆర్డినేటర్ రవి కుమార్ మెడల్‌తోపాటూ ధ్రువీకరణ పత్రం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, పుల్లూరి ప్రకాష్,టి వై యస్ యస్ అధ్యక్షులు కూన వేణు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు..

**తల్లిదండ్రులను మైమరిపించే విధంగా చిన్నారుల డ్యాన్సులు...**

**చిన్నారులు దేవలోకంలోని దేవకన్యలా వేషాధారణలతో నృత్యాలు.. ఆనందోత్సవాలల్లో మునిగిపోయిన తల్లిదండ్రులు..**










**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** అంగరంగ వైభవంగా వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులు దేవలోకంలోని దేవకన్యల వేషధారణలతో నృత్యాలు చేయడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆనందోత్సవాలల్లో మునిగిపోయారు మున్సిపల్ పరిధిలోని శ్రీవివేకానంద స్మార్ట్ కిడ్స్ హై స్కూల్ గుమ్మడిదల, ఆచార్యాద స్కూల్ అన్నారం, పాఠశాలల యాజమాన్యం కరస్పాండెంట్ చిమ్ముల జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ చిమ్ముల లతా రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ చిమ్ముల మల్లారెడ్డి, అనుభవజ్ఞులైనటువంటి అధ్యాపకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పాఠశాలలను ముస్తాబు చేసి పాఠశాల ప్రాంగణంలో వేదికను ఏర్పాటు చేసి వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి లతోపాటు కౌన్సిలర్ వివిధ పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు అందరినీ సాదరంగా ఆహ్వానించి వేదికపైకి తీసుకువెళ్లారు వేదికపై చిన్నారులు నిర్వహించినటువంటి నృత్యాలు తిలకిస్తూ ఆనందోత్సవాలల్లో మునిగితేలారు పాఠశాల వార్షికోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. చిన్నారులు బుడిబుడి అడుగులతో చిందులేస్తుంటే అవి చూసి మనసు ఆనందోత్సవాల్లో మునిగిపోయామన్నారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మమ్మల్ని ఆహ్వానించి చిన్నారుల నృత్యాలు తిలకించి ఆనంద పార్వస్యం చెందామన్నారు ఇందుకు పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలి ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్

**నాగర్ కర్నూల్ వాస్తవ తెలంగాణ న్యూస్:**. (మార్చి 1):నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎం ఈ ఎఫ్ పట్టణంలోని అంబేద్కర్ అంబేద్కర్ చౌరస్తాలో మాదిగ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ మాదిగ మాట్లాడుతూమాదిగఅమరవీరుల, త్యాగాలను, మాదిగ జాతి మరువదు, 30 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు,హొహొఆ విజయాన్నిఅంకితంహొహొఇస్తున్నామని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగహొప్రకటించారని, మాదిగ అమరవీరుల ఆశయాలు సాధించడం అంటే వర్గీకరణ విజయాన్ని మాదిజాతికి, భవిష్యత్ తరాలకు, అందించడమే, నిజమైన నివాళులు, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలుగా అమలు చేసిందిహొహొసంపూర్ణంగా శాస్త్రీయంగా ఎస్సీల్లో 58 కులాలకు సమాన న్యాయం చేసిందని. అమరులను ప్రతి మాదిగ బిడ్డ గుండెల్లో పెట్టుకోవాలి అని అన్నారు. ఎస్సి వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ మృతి వీరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదు.. మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదని. మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో మీ యాదిలో ఆశయాల దారిలో శ్రమిస్తామని, భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్ర అందిస్తాంఅని తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వలకు డిమాండ్ చేస్తున్నాం మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని, ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కుటుంబానికి కోటి రూపాయలు , మూడు ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాపరని వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని,వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటున్నామని 30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై 'మందకృష్ణన్న' పిలుపు మేరకు శ్రమించారని, వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నామని, 'త్యాగాలు విలువైనవి..'! జోహార్లు అర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోమీఖీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సౌట కాశిం ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఏదెల్లి అంజి,ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొయ్యల వెంకటేష్, అచ్చంపేట కౌన్సిలర్ అంతటి శివ,బిజెపి నాయకులు శంకర్,బీఎస్పీ నేత కృపాకర్,బుడగజంగల రాష్ట్ర నాయకులు మోతే రాజు,జగదీష్, ఎమ్మార్పీఎస్ నాయకులుకొండల్,అంజి,రాజశేఖర్,మహేష్,బుద్దుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# నియంత్రణ విశ్వాసంగా తప్పుగా భావించబడినప్పుడు

**ఖమ్మం, మార్చి 1, వాస్తవ తెలంగాణ న్యూస్:** ఉత్తరప్రదేశ్‌లో ఒక తండ్రి తన భార్యను, ఇద్దరు చిన్న కుమార్తెలను బుర్ఖా ధరించడంపై వచ్చిన వివాదంపై హత్య చేశాడని ఆరోపించబడిన వార్తను ఎందరో ముస్లిం మహిళలు జీర్ణించుకోలేకపోయారు. ఈ సంఘటన విధి, ప్రమాదం వల్ల కాక నియంత్రణను విశ్వాసంగా, క్రూరత్వాన్ని గౌరవంగా భావించిన వ్యక్తి వల్ల జరిగింది. ఈ చర్య భయానకత కాదనలేనిది, కానీ అలాంటి సంఘటనలు ఎంత త్వరగా మతపరమైన వైఫల్యాలుగా రూపాంతరం చెందుతాయి. ఇవి పితృస్వామ్యం, అభద్రత, అదుపులేని గృహ హింస నుండి పుట్టిన నేరాలు. స్పష్టంగా చెప్పాలంటే, ఖురాన్‌లోని ఏ వచనం, స్త్రీ మనస్సాక్షిని హింసతో అదుపు చేసే హక్కును పురుషుడికి ఇవ్వలేదు, అలాంటిది ఆమెను, ఆమె పిల్లలను హత్య చేయడం గురించి చెప్పనవసరం లేదు. ఇస్లాంలో బుర్ఖా, హిజాబ్ నిరాడంబరమైన దుస్తులు విశ్వాసాన్ని వ్యక్తపరచడమే తప్ప ఆధిపత్య ఆయుధం కాదు. పోలీసు దర్యాప్తుల ప్రకారం, నిందితుడు తన భార్య బుర్ఖా లేకుండా బయటకు రావడాన్ని వ్యతిరేకించాడని, దాన్ని "గౌరవం" విషయంగా భావించాడని నివేదించబడింది. కాగా, భయం ద్వారా నిలబెట్టుకునే గౌరవం అస్సలు గౌరవం కాదు. ప్రవక్త ముహమ్మద్ (స.అ.స) తన ఇంట్లో హింస ద్వారా విశ్వాసాన్ని ఎప్పుడూ బలవంతం చేయలేదు. ఖురాన్ పదేపదే కరుణ, సమ్మతి, జవాబుదారీతనం గురించి మాట్లాడుతుంది, మహిళల శరీరాలు లేదా ఎంపికలపై యాజమాన్యం గురించి కాదు. ముస్లిం మహిళలు తరచుగా అసాధ్యమైన స్థితిలో ఉంచబడతారు. అలాంటి నేరాలకు వ్యతిరేకంగా మాట్లాడేటప్పుడు, "మురికి బట్టలు ప్రసారం చేస్తున్నామని" మనకు చెబుతారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794